- బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి
- బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన అవసరం ఉంది
- ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...
- సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 27 | జనవరి | 2026 ♦ పేజీలు : 7






## రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలి...

**కొత్తగూడెం సింగరేణి (సింగరేణి) జనవరి 26:** కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్&పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు


మిగతా 2 లో...






- వార్ వన్ సైడ్ కానుందా!
- ప్రతిపక్ష పార్టీకి స్పందన అంతంత మాత్రమేనా?
- ప్రచారంలో ఎమ్మెల్యేకు జననీరాజనం
- బిఆర్ఎస్ కు జనం నుండి కానరాని స్పందనేనా?
- ప్రజల్లో స్పష్టమైన సంకేతాలు వ్యక్తమవు తున్నాయా!
- ప్రతి ఇంటి గడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే
- ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ ప్రచార అస్త్రాలా!
- మెజారిటీ సీట్లే లక్ష్యంగా పోటాపోటీ ప్రచారం
- మున్సిపాలిటీపై ఎగరనున్న కాంగ్రెస్ జెండానేనా
- క్లీన్ స్వీప్ చేయాలంటున్న మంత్రి


3 లో..


## మున్సిపల్ "పోరు"లో...
# హస్తం జోరు!

రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు పట్టం కట్టానున్నట్లు స్పష్టమవుతుంది. ముఖ్యంగా ఎమ్మెల్యే కోరం కన కయ్య మున్సిపల్ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇంటింటికి తిరు గుతూ ప్రచార నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల నుండి అనుహే స్పందన వస్తుందనే తెలుస్తుంది. ప్రతిపక్ష పార్టీ ఏదో మొక్కుబడిగా మూడు రోజుల్లోనే 24 వార్డులలో ప్రచారం ముగించినట్లు ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు మరో మారు గుర్తు చేస్తూ ఎమ్మెల్యే ప్రజలను ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ మాత్రం ప్రభుత్వ వైఫల్యా లను ఎండగట్టి లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ప్రజల నుండి అనుకూల స్పందన రావడం లేదనే సమాచారం. గత మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకే పట్టం కట్టిన జనం ఈసారి కూడా దానినే పునరావృతం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

## పామాయిల్ లో
# అంతర పంటగా పసుపు...

- మంత్రి తుమ్మల సాగు ప్రయోగం సూపర్ హిట్
- రైతులకు లక్షల లాభాల దారి చూపిన మంత్రి తుమ్మల

**దమ్మపేట జనవరి 26. (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో సరికొత్త సాగు విప్లవానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వయంగా నాంది పలికారు. పామాయిల్ తోటల్లో సంప్రదాయ అంతర పంటలకే పరిమితం కాకుండా లాభదా యకమైన పసుపు సాగు కూడా సాధ్యమేనని ఆయన నిరూ పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ లో అంతర పంటగా పసుపును ప్రయోగాత్మ కంగా సాగు చేయగా, ఈ ప్రయోగం రైతాంగంలో విశేష చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఈ ప్రాంత రైతులు పామాయిల్ తోటల్లో


మిగతా 2 లో...




## విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో మహానుభావుల విగ్రహాల పాత్ర కీలకం : ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జనవరి.26, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం, మొద్దుల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పి.ఆర్.టి.యు మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల ప్రారంభో త్సవ కార్యక్రమం గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట శాసనస భ్యులు జారె ఆదినారాయణ హాజరై, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి , పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి తో కలిసి విగ్ర హాలను ప్రారంభించారు. ఈ సంద



ర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమని తెలిపారు. సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక అని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయానికి ప్రతినిధిగా నిలుస్తారని, మహాత్మా గాంధీ సత్యం, అహింసలకు మార్గదర్శులని పేర్కొ న్నారు. ఈ మహానుభావుల


మిగతా 2 లో...

## పామాయిల్ లో అంతర పంటగా పసుపు

(మొదటి పేజీ తరువాయి...)

మూడు సంవత్సరాల లోపు వేరుశెనగ, మొక్కజొన్న వంటి పంటలనే వేస్తుంటారు. అయితే పసుపుకు ఉన్న మార్కెట్ గిరాకీని గమనించిన మంత్రి, ఈ ప్రాంత వాతావరణం పసుపు సాగుకు అనుకూలమా కాదా అనే అంశాన్ని తెలుసుకునేందుకు స్వయంగా సాగు చేపట్టారు. తాజాగా పసుపు దుంపలను మంత్రి పరిశీలించగా అవి బాగా ఊరడంతో పాటు అత్యంత నాణ్యంగా ఉండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పామాయిల్ తో పాటు అంతర పంటగా పసుపు సాగు చేపడితే రైతులకు అదనంగా లక్షల్లో లాభం వచ్చే అవకాశం ఉందని ఈ ప్రయోగం స్పష్టం చేసింది. మంత్రి హోదాలో ఉండి కూడా రైతులకు భరోసా కల్పించేందుకు స్వయంగా పొలంలోకి దిగి సాగు చేసి చూపడాన్ని స్థానిక రైతులు హర్షాతిరేకాలతో అభినందిస్తున్నారు.

## విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో మహానుభావుల విగ్రహాల పాత్ర కీలకం :ఎమ్మెల్యే జారె



(మొదటి పేజీ తరువాయి...)

విగ్రహాలు విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల కృషి అనివార్యమని పేర్కొంటూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని చెప్పారు. పి.ఆర్.టి.యు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ, భవిష్యత్ తరాలకు సరైన దిశానిర్దేశం చేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.

## రోడ్డు పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే





**దమ్మపేట, జనవరి. 26, (ప్రజా జ్యోతి):** దమ్మపేట జయలక్ష్మి టాకీస్ సమీపం నుంచి మందలపల్లి ఎక్స్ రోడ్ వరకు నూతనంగా నిర్మిస్తున్న తార్ రోడ్డు పనులను అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను, రోడ్డుకు వేస్తున్న తార్ మందాన్ని దగ్గరుండి పరిశీలించి, కాంట్రాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన రోడ్డు నిర్మాణం జరగాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా బలమైన రోడ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలి...

(మొదటి పేజీ తరువాయి...)

సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పి&పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు, పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము, మార్గదర్శి కూడా అని, రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకుపోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పుదు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి.

వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి. 1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి





దీనిని రక్షించుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థల తోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాటు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబందం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు. మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మ గలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి. బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగించారు.

**– ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భముగా ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్, బెల్లంపల్లి ఏరియా ను ఉత్తమ సింగరేణియన్ గా మరియు ఉత్తమ అధికారులుగా జిఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ప్రాజెక్ట్ మేనేజర్, జేవిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, ఏ.గంగాధర శివ ప్రసాద్, అడిషనల్ మేనేజర్, జేకేఓసి, ఇల్లందు ఏరియా, జే.వీరభద్రుడు, డిజిఎం(ఈ&ఎం), పికేఓసి, మణుగూరు ఏరియా, డి.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జి–1 ఏరియా, మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, ఓసిపి–III, ఆర్జి–II ఏరియా, ఏ.ఉదయ భాస్కర్, డిజిఎం(ఈ&ఎం) జిడికే–ఓసి I, ఆర్జి–III ఏరియా, పి.వేణు, డిప్యూటీ మేనేజర్,(ఎఫ్ఎంఎంసి) , ఏఎల్పి ఏరియా, ఆర్.శ్రీనాధ్, అడిషనల్ మేనేజర్, కేటికే–8 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.కోటయ్య, ఎస్ఈ(ఈ&ఎం), గోలేటి సిహెచ్పి, బెల్లంపల్లి ఏరియా, ఎం.వెంకటేష్, డిప్యూటీ మేనేజర్, కాశీపేట్–1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఐ.శ్రీనివాస్, కాలరీ మేనేజర్, ఎస్ఆర్పి ఓసిపి ఇంక్లయిన్, శ్రీరాంపూర్ ఏరియా, ఎం.మదన్ మోహన్, జిఎం(ఈ&ఎం) పిసిఎస్, ఎస్టిపిపి, శ్రీ టి.ఆనంద్ సుధాకర్, మెడికల్ సూపరింటెండెంట్, మెయిన్ ఆసుపత్రి, కార్పొరేట్, మరియు ఎన్సిడబల్యూఏ ఉద్యోగులలో ఉత్తమ సింగరేణియన్ లయిన కే.కమల్ కుమార్, సపోర్ట్ మ్యాన్, కేటికే–1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.సాంబయ్య, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే– ఓసి–1, ఆర్జి–III ఏరియా, శ్రీ బి.ఓదెలు, ఎస్డిఎల్ / ఎల్హెచ్డి ఆపరేటర్, అడ్రియాల ప్రాజెక్ట్, పి.మల్లా రెడ్డి, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే.ఓసిపి–III, ఆర్జి–II ఏరియా, సిహెచ్.రాఘవ రెడ్డి, ఫిట్టర్(ఓసిపి) జిడికే–సిఎం(2, 2ఏ & 5), ఆర్జి–I ఏరియా, జి.రమేష్, హెడ్ఓవర్ మ్యాన్, ఖైరిగూడ– ఓసిపి, బెల్లంపల్లి ఏరియా, బి.సత్యనారాయణ, హెడ్ఓవర్ మ్యాన్, కేకేఓసిపి, మందమర్రి ఏరియా, కే.సమ్మి రెడ్డి, ఎస్డిఎల్ ఆపరేటర్, ఆర్కేఎన్టి, శ్రీరాంపూర్ ఏరియా, కే.బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసి, మణుగూరు ఏరియా, జి.బసవ సింగ్, జనరల్ అసిస్టంట్, కోయగూడెం ఓసిపి, ఇల్లందు ఏరియా, బి.సురేష్ బాబు, ఎలెక్ట్రీషియన్(ఓసిపి) వికేసిఎం, కొత్తగూడెం ఏరియా, కే.వెంకటేశ్వర్లు, ఈ.పి.ఆపరేటర్, జేసిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, కే.శశిధర్, సీనియర్ అసిస్టంట్, ఎస్టిపిపి, ఎం.సత్యనారాయణ, ఫోర్మెన్, నైని లను సన్మానించారు. డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఓ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం వారికి డాక్టర్ బి.ఎన్.కేశవరావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియాకు, స్వచ్ఛతా హి సేవ–2025 కార్యక్రమంలో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన మణుగూరు ఏరియా, ఉత్తమ మొదటి ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, విశిష్ఠ అతిధులుగా డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ ( పి&ఎం) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధి లోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్&పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





- వార్ వన్ సైడ్ కానుందా!
- ప్రతిపక్ష పార్టీకి స్పందన అంతంత మాత్రమేనా?
- ప్రచారంలో ఎమ్మెల్యేకు జననీరాజనం
- బిఆర్ఎస్ కు జనం నుండి కానరాని స్పందనేనా?
- ప్రజల్లో స్పష్టమైన సంకేతాలు వ్యక్తమవు తున్నాయా!
- ప్రతి ఇంటి గడపకు తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే
- ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ ప్రచార అస్త్రాలా!
- మెజారిటీ సీట్లే లక్ష్యంగా పోటాపోటీ ప్రచారం
- మున్సిపాలిటీపై ఎగరనున్న కాంగ్రెస్ జెండానేనా
- క్లీన్ స్వీప్ చేయాలంటున్న మంత్రి

# మున్సిపల్ "పోరు"లో... హస్తం జోరు!

రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు పట్టం కట్టానున్నట్లు స్పష్టమవుతుంది. ముఖ్యంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇంటింటికి తిరుగుతూ ప్రచార నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల నుండి అనుహే స్పందన వస్తుందనే తెలుస్తుంది. ప్రతిపక్ష పార్టీ ఏదో మొక్కుబడిగా మూడు రోజుల్లోనే 24 వార్డులలో ప్రచారం ముగించినట్లు ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు మరో మారు గుర్తు చేస్తూ ఎమ్మెల్యే ప్రజలను ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ప్రజల నుండి అనుకూల స్పందన రావడం లేదనే సమాచారం. గత మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకే పట్టం కట్టిన జనం ఈసారి కూడా దానినే పునరావృతం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

కానీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాత్రం తమ పార్టీయే చైర్మన్ పీఠం కైవసం తీసుకుంటుంది అన్న ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ అది ఎంత మాత్రం సాధ్యం కాదని, మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం పక్క అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారు.

### ›› వార్ వన్ సైడ్ కానుందా!

ఇల్లందు మున్సిపాలిటీ చరిత్రలో ప్రతి మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క ఎన్నిక మినహా మిగిలిన వాటిలో అధికార పార్టీ వైపు ఇల్లందు ఓటర్లు ఉండడం జరుగుతుంది. దీంతో అతి త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వార్ వన్ సైడ్ చేసి చైర్మన్ పీఠంతోపాటు అన్ని స్థానాలను దక్కించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం తమదే గెలుపు అని చెబుతున్నప్పటికీ ఆ స్థాయిలో ప్రజల నుండి కొంతమేర కూడా సానుకూలత రావడం లేదనేది తేటతెల్లమవు తుందనే చర్చ జోరుగా కొనసాగుతుంది.

### ›› క్లీన్ స్వీప్ చేయాలంటున్న మంత్రి

మున్సిపాలిటీలో ప్రజల సమస్యలపై అవగాహన, ప్రజల్లో మమేకయ్యే వారికి పార్టీ టికెట్స్ కేటాయిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇల్లందు మున్సిపల్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి 24 వార్డులో గాను 24 వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి కాకుండా పార్టీ కోసం పార్టీ జెండా మోసిన వారికి మెరిట్ ప్రాతిపదికన సీట్లను కేటాయిస్తామని, అవకాశం లేకపోవడం వల్ల అందరికీ న్యాయం చేయడం సాధ్యపడదని, రానున్న రోజుల్లో అందరికీ సరైన గౌరవం కల్పించే బాధ్యత తనదేనని మంత్రి భరోసా ఇచ్చినట్లు తెలుస్తుంది.

### ›› అధికార పార్టీకి జనం నుండి అనూహ్య స్పందన

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత కొన్ని రోజుల నుండి ఇల్లందు మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి జనం నుండి అన్యుయే స్పందన వ్యక్తమవుతుందని స్పష్టమవుతుంది. ఇదే తరహాలో బిఆర్ఎస్ కు మాత్రం స్పందన కానరావడం లేదని, ప్రజల్లో వస్తున్న స్పందనను చూస్తే అర్థమవుతుందనేది ప్రచారం జరుగుతుంది. ఇదే కొనసాగితే ఇల్లందులో చైర్మన్ పీఠం అధికార పార్టీ కైవసం చేసుకుంటుందనేది తేటతెల్లమవుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ›› ప్రతి ఇంటి గడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే

ప్రజల ఆశీర్వాదాలతో రాష్ట్రంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే గోడం కనకయ్య 24 వార్డుల లోని ప్రతి ఇంటి గడపకు తిరుగుతున్నారు. ఈ క్రమంలో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉంటామని స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీతో పాటు మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని ప్రజలు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు.

### ›› కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమేనా!

మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారందరూ ఆ ప్రభుత్వ పార్టీకే ఓట్లు వేసి గెలిపించడం జరుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతోమంది ప్రభుత్వ పథకాలతో పాటు ఇతరత్రా వాటి ద్వారా లబ్ధి పొందిన వారెందరో ఉండడం వల్ల ఈ దఫా మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ కేవలం ఉనికి కోసమే ప్రయత్నం చేయాల్సి ఉంటుందని, ఇల్లందులో అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు రాబోతున్నాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

కాగా ఇప్పటికే ఆగమేఘాల మీద మూడు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేయగా, అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో రోజుకు రెండు నుంచి మూడు వార్డులలో కలియ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరుగుతుంది. ఏది ఏమైనా ప్రజలు అధికార పార్టీ వైపు ఉంటున్నారన్నది స్పష్టమవుతున్నప్పటికీ, తుది తీర్పు వచ్చేంతవరకు మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.



# విద్యార్థుల ఆరోగ్యానికి బాసటగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ♦ జడ్పీహెచ్ఎస్ మందలపల్లి హై స్కూల్‌కు దాతల జల కానుక





**దమ్మపేట, జనవరి.26 (ప్రజా జ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పిహెచ్ఎస్ మందలపల్లి హై స్కూల్‌లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మందలపల్లి నూతన సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించే దిశగా కీలక అడుగుగా నిలిచింది.ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీ దేవరపల్లి అజయ్ కుమార్ (చిన్న బుజ్జియ్య) ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్వతనేని వర ప్రసాద్, దమ్మపేట లయన్స్ క్లబ్ చైర్మన్ శ్రీ అంకత మహేశ్వర రావు, దమ్మపేట పేట వాసవి క్లబ్ చైర్మన్ శ్రీ ధారా మల్లికార్జున రావు, జడ్పిహెచ్ఎస్ మందలపల్లి, ఎంపీ యుపిఎస్ మందలపల్లి పాఠశాల సిబ్బంది సహకారంతో అందించారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మురళి, దార మల్లికార్జున రావు, పర్వతనేని వర ప్రసాద్, నల్లగళ్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు, ఇతర ప్రముఖులు, మాజీ విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. న్నయ్య పాఠశాల సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని అందరూ అభినందించారు.

# ఘనంగా రిపబ్లిక్ డే వేడుక



**చర్ల, జనవరి 26: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం చర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 77.వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నూప రమేష్ జాతీయ జండా ను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం యొక్క పరిధి చాలా గొప్ప దని దానిని గౌరవిస్తూ ఉండాలని అయన అన్నారు.మన హక్కులు భాద్యతలు రాజ్యాంగము నకు లోబడి ఉంటాయని అయన వివరించారు.అనంతరం చిన్నారులకు ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా ఫహీం. జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ. సంతపురి సతీష్. మండల కార్యదర్శులు ముత్తారపు శ్రీనివాస చారి.చుక్క శివ. విశ్వనాథ్.పర్సిక వినయ్. యలమందల. భానుప్రకాష్. సందీప్. నాగయ్య. వెంకటేశ్వర్లు. విజయ్.తదితరులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందనగా 108 సేవలపై స్పష్టత

- 24 గంటలు అంబులెన్స్ అందుబాటులోనే
- మండల కేంద్రంలో 108 వాహనం 24 గంటలు సిద్ధం... ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి :** సోమవారం ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన 108 అంబులెన్స్ సేవలపై వార్తా కథనానికి స్పందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్ధిన్ వెంటనే స్పందించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండల కేంద్రంలో 108 అంబులెన్స్ 24 గంటలు అందుబాటులోనే ఉంటుందని స్పష్టత ఇచ్చారు. మండల ప్రజలు ప్రతినెల 60 నుంచి 80 వరకు ప్రమాద క్షతగాత్రులను, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తరలించేందుకు 108 సేవలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ఎంతో కీలకమని, ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే 108కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు. మండల పరిధిలో గర్భిణీలు, ప్రమాద క్షతగాత్రులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు 108 అంబులెన్స్ సేవలను మరింతగా వినియోగించుకోవాలని కోరారు. అలాగే అత్యవసర పరిస్థితులలో చుట్టుపక్కల మండలాల పరిధిలోని గ్రామాలకు కూడా 108 సేవలు అందుతున్నాయని తెలియజేశారు. ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా 108 సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్ధిన్ పేర్కొన్నారు. ప్రజలు సహకరించి 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుక

**కొత్తగూడెం సింగరేణి (సింగరేణి), జనవరి 26:** సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఉన్న సింగరేణి కాలరీసు ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో కార్పొరేట్ ఏరియా లైసెన్ ఆఫీసర్ డాక్టర్ కొమ్ము మాలతి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం లో స్త్రీలకు అనేక హక్కులు కల్పించిన దాత అని కొనియాడారు. నేడు భారతదేశ వ్యాప్తంగా అందరికీ సమాన అవకాశాలు సమాన హక్కులు కల్పించిన వ్యక్తి అని తెలియజేసినారు. అంతోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం వల్ల మనువాదుల రాజుల పాలన ఆంగ్లేయుల వలస పాలన పోయి ఈరోజు భారత దేశ ప్రజలమైన మనం ఈరోజు నుండి 77వ గణతంత్ర రాజ్యాంగ ఏర్పడి "సర్వ సత్తక ప్రజాస్వామ్య లౌకిక సౌమ్యవాద రాజ్యాంగ "భారత దేశం" ప్రజలందరూ ఈరోజు నుండి స్వతంత్ర పాలన మనకు వచ్చినది ఈ యొక్క పాలన 1950 జనవరి 26 నుండి ఉదయం 10-18 గంటలకు నిమిషముల నుండి రాజ్యాంగబద్ధ ప్రజా పాలన స్వీకారం చుట్టబడినది అందుకే ఈరోజు మనము భారతదేశంలో గణతంత్ర రాజ్యాంగ జరుపుకుంటున్నాము పెల్లి చేసినారు. ఈ కార్యక్రమంలో జిమ్మిడి మల్లేష్, పొన్నగంటి అంకుస్, మైలా రాజేశ్వరరావు, ఊట్ల గణేష్, రాజశేఖర్, వంగపండ్ల సుమన్, బీసీ నాయకుడు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**చర్ల, జనవరి 26 : ( ప్రజా జ్యోతి):** చర్ల మండల కేంద్రంలో సోమ వారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి హరిప్రసాద్ చేతుల మీదుగా ఆదివాసీ టీచర్స్ పెడరేషన్ (ఏ టి ఎఫ్ )నూతన క్యాలెండర్ ని అవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ విద్య ను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులంత కృషి చేయాలని కోరారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రచార కార్యాదర్శి పర్శిక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పీ ఆర్ సి ని విడుదల చేయాలని, ఆసియా ఖండం లోనే ఆదివాసీ గిరిజన )కుంభమేళ పేరుగాంచిన మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28,29,30 మూడు రోజులు సెలవులు ప్రకటించాలని, నూతన పింఛను విదానాన్ని రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ,5వ షెడ్యూల్ ఏరియా లోని ఉపాధ్యాయ పోస్టులను ఏజెన్సీ డి ఎస్సీ ద్వారా ఆదివాసీ నిరుద్యోగులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ టి ఎఫ్ మండల నాయకులు తాటి నర్సింహరావు,శ్యామల నాగరాజు,కణితి శ్రీను, దుబ్బ రమేష్,బి సంతోష్ కుమార్ తదితరకులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామం నుంచి జిల్లా స్థాయి గుర్తింపు...

# 'ఉత్తమ ఉద్యోగి' అవార్డ్ అందుకున్న బొమ్మర్ల సంపత్!

- కష్టాలే బాట... సేవే లక్ష్యం... అవార్డుతో మరింత వెలుగులోకి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఘన సన్మానం







**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం మరియు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము లలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మర్ల సంపత్ కు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఉత్తమ ఉద్యోగి" అవార్డు లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సంపత్ అందుకోవడం ముదావహంగా మారింది. మారుమూల గ్రామం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, పట్టుదలతో ముందుకు సాగి, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగా సంపత్ నిలిచారు. తల్లిదండ్రులు లేని పరిస్థితుల్లో చిన్ననాటి నుంచే కష్టాల మధ్య పెరిగి, తన కృషితో నేడు ఈ అవార్డు అందుకోవడం అందరికీ ఆదర్శంగా మారిందని పలువురు పేర్కొన్నారు. బొమ్మర్ల నరసమ్మ – సూరయ్య కుమారుడైన సంపత్ మైబాద్ జిల్లా నెల్లికూతురు మండలం లొట్లనాగారం గ్రామంలో జన్మించారు. చిన్నతనంలో తల్లిదండ్రుల సహాయం లేకుండా ఎదిగారు. మాచర్ల వెంకటేశ్వర్లు, పద్మల వద్ద, చిన్నమ్మ–బాబాయిల ఇంట్లో పెరిగి జీవితాన్ని ముందుకు తీసుకెళ్లారు.

అయినా చదువు మీద దృష్టి తగ్గకుండా నిరంతరం కృషి చేశారు. సంపత్ విద్యాభ్యాసం విషయానికి వస్తే కారుకొండ – రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని హేమచంద్రపురంలో చదువుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటవ తరగతి నుంచి పీజీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేయడం విశేషంగా నిలిచింది. కష్టాలను జయించి, సేవాభావంతో ఉద్యోగ జీవితాన్ని కొనసాగిస్తూ అందరికీ స్ఫూర్తిగా మారారు. నేడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున "ఉత్తమ ఉద్యోగి" అవార్డును శ్రీ బొమ్మర్ల సంపత్‌కు అందజేశారు. రెండు ఆలయాలకు కూడా గత దశాబ్దానికి పైగా విశేష సేవలు అందిస్తూ, భక్తుల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్నారని అధికారులు ప్రశంసించారు. ఆలయ వ్యవహారాల నిర్వహణలో చురుకుదనం, బాధ్యతాయుత సేవలు, విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేయడం వల్లే ఈ గౌరవం దక్కిందని పలువురు తెలిపారు. అన్నపురెడ్డిపల్లిలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం కూడా సంపత్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు, దాతలకు శివాలయం పూర్వీకుల చరిత్రను వివరిస్తూ, గుడి ప్రాధాన్యతను తెలియజేస్తూ దాతృత్వానికి ప్రోత్సహిస్తుంటారని తెలిపారు. ఆలయానికి ఏవైతే అవసరమైన వస్తువులు, సామగ్రి కావాలన్నా వాటిని దాతల ద్వారా సేకరించే విధంగా ముందుండి కృషి చేస్తుంటారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పనుల్లో సంపత్ వంతు పాత్ర కూడా స్పష్టంగా ఉందని, ఆయన అంకితభావంతో శివాలయం మరింత అభివృద్ధి చెందుతోందని ప్రజలు భావిస్తున్నారని సమాచారం. సంపత్ కుటుంబ విషయానికి వస్తే ఆయన భార్య పేరు సంధ్యారాణి. పెద్ద కుమారుడు శ్రీ నాగ నరసింహ ఆరుద్ర సమీర్, చిన్న కుమారుడు ఓం శ్రీ. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగంలోనూ నిబద్ధత చూపడం ప్రశంసనీయం. కష్టాల్లోనూ వెనుకడుగు వేయకుండా చదువు, ఉద్యోగం, సేవ అనే మార్గాన్ని ఎంచుకుని ఎదిగిన సంపత్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని, ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని మల్లికార్జున స్వామిని ప్రార్థిస్తున్నామని పలువురు తెలిపారు. సంపత్‌కు లభించిన ఈ గౌరవం మరింత సేవాభావాన్ని పెంచి, ఆయన ప్రయాణం ఇంకా గొప్ప స్థాయికి చేరాలని అందరూ ఆకాంక్షించారు.

## వనవాసీ పరిషత్ కు నిత్యవసరాల వితరణ



**చర్ల, జనవరి 26:( ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు సోమవారం చర్లకు చెందిన శ్రీ శ్రీనివాసా క్లాత్స్ స్టోర్స్ యజమాని నంబూరి శ్రీనివాసరావు – అశ్విని దంపతుల కుమార్తె లేక్షశ్రీ జన్మదినంతో పాటు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం, స్వీట్స్, బిస్కెట్స్, పండ్లను పంపిణీ చేసారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిద క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతులుగా స్టేషనరీను పంపిణీ చేసారు. మరోవైపు మిర్తిపాటి రాంబాబు – రమణ దంపతుల కుమార్తె సమంత జన్మదినం పురస్కరించుకొని 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, పోలిన రమాదేవి, లవన్ కుమార్ రెడ్డి, గొంది శోభన్‌బాబు, గొంది ప్రసన్నకుమారి, కలం జ్యోతి, గాదంశెట్టి నర్సింహారావు, గాదంశెట్టి లక్షి ప్రసన్న, నంబూరు అశ్విని, లేక్షశ్రీ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇల్లందు, జనవరి 26, ప్రజా జ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు కోర్టులో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ బొమ్మగాని రమేష్, పోలీస్ స్టేషన్ లో సీఐ తాటిపాముల సురేష్, టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, పంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోట రవి కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ధన్ సింగ్, 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి), బిఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్జెసి కృష్ణ, జిఎం కార్యాలయంలో జిఎం వీసం కృష్ణయ్య, పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండాను ఆవిష్కరించారు.

# శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో రిపబ్లిక్ డే వేడుక



**చర్ల, జనవరి 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా తేగడ శ్రీ సరస్వతీ విద్యానికేతన్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు జరిగాయి .చిన్నారులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలతో నినాదాలు చేస్తూ అందరినీ అలరించారు. ఈ సందర్భగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ గా కె టోనీ సన్ ఆఫ్ వెంకట్ తేగడ ఎంపిక అయినట్లు తెలియచేసారు .ప్రతీ సంవత్సరం లాగ సంవత్సర ఉత్తమ విద్యార్ధి టోనీ అని వారి తల్లితండ్రుల రమాదేవి,నానమ్మ సత్తెమ్మ చేతుల మీదుగా జాతీయ ఆవిష్కరణ జరిగినట్టు,రాజ్యాంగ రూపకర్త డా బి ఆర్ అంబేద్కర్ గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగింది అని ఈ కార్యక్రమం మొత్తం అరుణ ఆధ్వర్యంలో చాలా చక్కగా ఆనందం గా జరిగింది అని అన్నారు .ఉపాధ్యాయులఅందరికి అభినందనలు అని అలానే మాకు అండదండగా ఉన్న మా విద్యార్ధుల తల్లిదండ్రులకి కృతజ్ఞతలు అని తెలియచేశారు. ఈ సందర్భంగా సంవత్సర ఉత్తమ విద్యార్ధి టోనీ అమ్మ రమాదేవి నానమ్మ సత్తెమ్మ మాట్లాడుతూ మా టోనీ ఉత్తమ విద్యార్ధి గా ఎపింక అవ్వడం మాకు గర్వకారణం అని మాకు జాతీయ పతాక ఆవిష్కరణ చేయమని స్కూలు యాజమాన్యం ఆహ్వానించడం చాలా ఆనందం గా ఉంది అని, ఈ అవకాశం ఇచ్చిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ వారికి, ఈ రకంగా ఉత్తమ విద్యార్ధి గా మా బిడ్డని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి వెంకటలక్ష్మి విద్యార్థులునీ ఉద్దేశించి అందరూ చాలా బాగా ప్రదర్శించారు అని ఈ అమరయోధులే అసలైన హీరోలు అని వారిని విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని వారి గుణగణాలు ఆచరణీయం అని అన్నారు . విద్యార్థులనీ తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను, పాఠశాల ని అభినందించారు. అరుణ మాట్లాడుతూ దేశనాయకులు, రాజ్యాంగం గూర్చి వివరించి అన్ని పాఠశాలల మాదిరి గా కాక మా శ్రీ సరస్వతీ విద్యానికేతన్ లో పిల్లల వైపు నుండే ఆలోచించి వారికి అవసరం ఐన ప్రతి అంశం లో అవగాహన కల్పిస్తూ వారిని మరింత సమర్ధవంతంగా ఉత్తమ విద్యార్థిలు గా తీర్చిదిద్దడం మా విద్యాసంస్థ యొక్క ప్రత్యేకత అని వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజేశ్వరి అరుణ చంద్రకళ పూజ శ్రావణి అమీనా సాంబశివరావు, తల్లిదండ్రులు, విద్యార్ధినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి కర పత్రాలు ఆవిష్కరణ



**చర్ల, జనవరి 26: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి ఫిబ్రవరి నెలలో 15,16 న జరుగనున్న సందర్భగా తేగడ జాతర తేగడ తీర్ధంకు సంభందించిన కర పత్రాల ఆవిష్కరణ జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ జమ్ముల.మురళీ , ఉప సర్పంచ్ పాగా.రామ్ ప్రసాద్. వార్డు నెంబర్ మద్ది .స్వప్న. గ్రామ పెద్దలు . కోస రాజు కుమార్ రాజా గారు,దినసరపు. కృష్ణా రెడ్డి గారు,సంజీవ రెడ్డి , దాట్ల.వెంకటేశ్వర రాజు ,పాకలపాటి.సత్యనారాయణ రాజు ,బండి.రామ కృష్ణ ,దొడ్డి. రామ చంద్ర ప్రభు ఆలయ నిర్వాహకులు. యల్లమందల. శ్రావణ కుమార్,శివ ప్రతాప్,నాగవేణి,భద్రయ్య, జ్యోత్స్న రమణి ఆలయ అర్చకులు భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా నామా నాయక్



**ఇల్లందు, జనవరి 26, ప్రజాజ్యోతి:** మండలంలోని చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు (పిజి హెచ్ యం ) గా పనిచేస్తున్న బానోత్ నామానాయక్ కు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. వరుసగా 15వ సారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగిందని నామా నాయక్ తెలిపారు. బానోత్ నామా నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రశంసా పత్రం రావడం పట్ల చిన్నంగుల గడ్డ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మండలంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**–బూర్గంపహాడ్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఉద్యోగ, కార్మిక సంఘాల యూనియన్ల కార్యాలయాలతో పాటు ఐటీసీ కర్మాగారం, బ్రిలియంట్, ఎంఎస్ఆర్, ఆచార్య పాఠశాలల్లో, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, పోలీస్టేషన్లో ఎస్సై మేడా ప్రసాద్, సారపాక ఐటీసీ పీఎస్పీడీలో యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బ్రిలియంట్ విద్యాసంస్థల్లో అధినేత బీఎన్ఆర్ జెండా ఆవిష్కరణ చేసి ప్రధాన సెంటర్ లో వివిధ వేషధారణలో, విన్యాసాలతో విద్యార్థులు అలరించారు. అలాగే బీఆర్టీయూ, ఐఎన్టీయూసీ, టీఎన్టీయూసీ, ఏఐటీయూసీ, బీఎంఎస్ కార్మిక సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సారపాకతో పాటు పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యాసంస్థల యాజమాన్యాలు జాతీయ జెండాలను ఆవిష్కరించి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గణతంత్ర వేడుకలు



**కొత్తగూడెం :** సుందరంగా అలంకరించి తీర్చి దిద్దిన ప్రగతి మైదానంలో 77వ గణతంత్ర వేడుకలు ఘణంగా జరిగాయి. సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన ఈ కార్యక్రమానికే హైలైట్ గా నిలిచింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గౌ :జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు హాజరయ్యారు. పతాక ఆవిష్కరణ అనంతరం పోలిసుల గౌరవ వందనం స్వీకరించిన అతిథులు. కలెక్టర్ తమ ప్రసంగం తర్వాత వివిధ రకాల శాఖలకు సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు. నగరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శన అతిథులని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సింగరేణి పాఠశాల విద్యార్థినుల గ్రూప్ డాన్స్ అందరిని ఆకట్టుకోవడం విశేషం.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయలు , స్థానిక పార్టీ కార్యాలయలు జెండా ఆవిష్కరణ**



**టేకులపల్లి, జనవరి 26,ప్రజాజ్యోతి :** భారత్ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను టేకులపల్లి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థలలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించిన జాతీయ పతాకాలను ఎగురవేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బైరు మల్లీశ్వరి, స్థానిక మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరభద్రం, పోలీస్ స్టేషన్లో టేకులపల్లి ఎస్ ఐ రాజేందర్ మువెన్నెల జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం ఆగస్టు 15న వచ్చినప్పటికీ బ్రిటిష్ పరిపాలన విధానంలోనే పాలన జరిగింది అనంతరం జనవరి 26న మన రాజ్యాగాన్ని ఏర్పాటు చేసుకుని పూర్తిగా మన పరిపాలనలోకి రావడం వలన జనవరి 26న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్చా,స్వాతంత్ర్యాలు అని అన్నారు. అలాగే మండలంలోని 36 పంచాయితీలలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యాలయాలు, పిఎసిఎస్ లో జెండా ఆవిష్కరించారు.

## లింగాపురంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం

**♦ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**




**చర్ల, జనవరి 26: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా లింగాపురం పంచాయతీలో నూతనంగా నిర్మించబడిన పంచాయతీ భవనాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లింగాపురం పంచాయతీ సర్పంచ్ గుగులోతు మంగను శాలువాతో సత్కరించారు. అలాగే పంచాయతీ సెక్రటరీ నరసింహారావును, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణను సాలువాల తో డాక్టర్ తెల్ల వెంకటరావు సత్కరించారు. ఈ సందర్భగా డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను అందేలాగా అర్హులకు వచ్చేలాగా చూడాలని లింగాపురం పంచాయతీ పరిధిలో సమస్యలను పరిష్కరించుకుంటూ పోతూ పంచాయతీ కార్యాలయ సిబ్బంది అందరూ ప్రజల మన్ననలు పొందాలని మిగిలిన పంచాయతీలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకటరావుకు పలువురు మండల ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన డాక్టర్ తెల్లం వెంకట్రావు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహారావు సర్పంచ్ గోగులోతు మంగ,ఉప సర్పంచ్ తడికల నరేష్ (నాని ),వార్డు నెంబర్లు పూణెం మహాలక్ష్మి,పూజారి దివ్య,పుణ్యం వరలక్ష్మి,గొప్ప లీల,మొడియం లావణ్య, దేవరకొండ సాయికుమార్,తోటపల్లి పార్వతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవికుమార్, చర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి, లంక రాజు,మేడిచర్ల కుమార్ ,ఆవుల పుల్లారావు, ఆవుల బాబురావు, చర్ల సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు , గొంపల్లి సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ పరిటాల లోకేష్, రాయుడు ,సల్లా పవన్ ,చల్ల సంతోష్, చింతలపూడి లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది రమణయ్య, ఆనంద్ ,జయరాజు, రాములు,ముత్యాల సంపత్ ,ఆడ్లగట్ల రాఘవేంద్ర, సాదం శ్రీనివాసరావు, ముడెం ఆదినారాయణ, ముత్యాల నవీన్ ,ముత్యాల రాణి, సాధన, లోకనాథం, మెదుపుల మల్లికార్జున్, అలవాల బాలు, విజయ నాయుడు, తోటమల రవి,తోట మల్ల గోపాలరావు,తోట మల్ల కన్న,ఎడెల్లి గణపతి, గుడపాటి రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## మేడారంకు పయనమైన పగిడిద్దరాజు.





**గుండాల ప్రజా జ్యోతి జనవరి 26.** బుధవారం నుండి ప్రారంభం కానున్న మేడారం జాతర కు గుండాల నుండి పగిడిద్దరాజు సోమవారం పయనమయ్యారు. ఆసియా ఖండంలో అతిపెద్ద జాతరగా పేరుందిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర కు మొదటి ఘట్టంగా సమ్మక్క భర్త వేపల గడ్డ గ్రామం అర్రెమ్ వంశీయుల ఇలవేల్పు పగిడిద్దరాజు ను పెళ్ళికొడుకుగా ముస్తాబు చేసుకొని మేడారం కు పయనమయ్యారు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గా వచ్చే సమ్మక్క సారక్క జాతరకు ఆనవాయితీగా గుండాల మండలం వేపలగడ్డ గ్రామం నుండి పగిడిద్దరాజును తీసుకు వెళ్లేందుకు సోమవారం కాలినడకతో ప్రయాణం అయ్యారు దీనిలో బాగానే వేపలగడ్డ గ్రామంలో గర్భగుడి వద్ద పగిడిద్దరాజు పగడలను. అలంకరించుకొని సమీపంలోని పగిడిద్దరాజు గద్దెల వద్ద పూజారులు వడ్డెలు పూజలు నిర్వహించి అనంతరం బయలుదేరి వెళ్లారు మూడు రోజులుగా కాలినడకతో పగిడిద్దరాజును (పగడలను) తీసుకొని బుధవారం సాయంత్రం మేడారం గద్దెల పైకి చేరుకోనున్నారు బుధవారం సాయంత్రం పకిరిద్దరాజు చేరిన వెంటనే సార్లమ్మను గోవిందరాజును ఆయా గ్రామాల నుండి తీసుకొని గద్దెలపైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం కానుంది పగిడిద్దరాజును గద్దెల వద్ద పూజలు నిర్వహిస్తూ ఉండగా మేడారం ట్రస్ట్ చైర్మన్ ఇరుప సుకన్య మేడారం సమ్మక్క ప్రధాన పూజారి స్వామి మాజీ చైర్మన్ లచ్చు పటేల్ హాజరు కావడంతో గ్రామస్తులు వారిని ఆహ్వానించి అందరూ కలిసి పూజలు నిర్వహించారు వేపలగడ్డ గ్రామస్తులు ఇతర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మేడారం ట్రస్ట్ చైర్మన్ సుకన్య మాట్లాడుతూ పగిడిద్దరాజు గద్యలను అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు ఆనవాయితీగా జరిగే ఈ కార్యక్రమానికి తను హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో అరె వంశీయులు పూజారులు వడ్డెలు అప్పయ్య బుచ్చయ్య ఇద్దయ్య లక్ష్మీనరసు చిన్న కాంతారావు పెద్ద కాంతారావు రమేష్ నాగేశ్వరరావు మంగయ్య చంద్రయ్య పాల్గొన్నారు

## మానవత్వం చాటిన పేపర్ బాయ్

♦ -దొరికిన సెల్ఫోన్ అప్పగింత



**బూర్గంపహాడ్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** ఇంటింటికి వెళ్లి పేపర్ వేసే పేపర్ బాయ్ మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ కు చెందిన చింతల లక్ష్మణ్ మిషన్ భగీరథ వాటర్ లో పనిచేస్తూ కుటుంబ అవసరాల నిమిత్తం పేపర్ బాయ్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. తెల్లవారుజామున పేపర్ వేసే క్రమంలో జాతీయ రహదారి పక్కనే రూ.20వేల విలువైన సెల్ఫోన్ దొరికింది. దొరికిన ఆ సెల్ఫోన్ ను గ్రామపెద్దలకు అందించి ఎవరిదో తెలుసుకుని వారికి ఇవ్వాలని కోరాడు.కాగా ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామానికి చెందిన దొడ్డా నరసింహ యాదవ్ గా గుర్తించి పిలిపించారు. గ్రామపెద్దలు సారెడ్డి దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ యన్నం వెంకటేశ్వర నాయుడు, చేతుల రత్నం, నగులూరు వీరారెడ్డిల సమక్షంలో పేపర్బాయ్ లక్ష్మణ్ బాధితునికి సెల్ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు చింతా లక్ష్మణ్ మానవత్వాన్ని అభినందించారు.

## ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అంకంపాలెం

♦ ఎమ్మెల్యే జారే చేతుల మీదుగా బహుమతుల ప్రదానం





**దమ్మపేట, జనవరి. 26,(ప్రజా జ్యోతి )** ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అంకంపాలెం వర్సెస్ తిరుమలకుంట జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు సాగగా అంకంపాలెం జట్టు ఫైనల్ విజేతగా నిలిచింది. రన్నర్‌గా తిరుమలకుంట, మూడవ బహుమతి గొల్లగూడెం, నాలుగవ బహుమతి గండుగులపల్లి జట్లు సాధించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని యువత క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అంకంపాలెం టీం సభ్యులకు రూ.50,116/-ను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేయగా, రెండవ బహుమతి తిరుమలకుంట టీంకు రూ.30,116/-ను దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మూడవ బహుమతి గొల్లగూడెం టీంకు రూ.20,116/-ను మాజీ ఎమ్మెల్యే వెచ్చా నాగేశ్వరరావు , నాలుగవ బహుమతి గండుగులపల్లి టీంకు రూ.10,116/-ను అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ , మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు , దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్ , ఎస్సై సాయి కిషోర్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాహుల్ విజ్ఞాన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు






**చర్ల , జనవరి 26:(ప్రజా జ్యోతి):** చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవం ను సోమవారం ఘనంగా నిర వ్వహించారు. రాహుల్ విద్యాలయం డైరక్టర్ కొసరాజు హరి చరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.. అనంతరం రాహుల్ విద్యార్థినీ విద్యార్థులు విద్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం మీదుగా అంబేద్కర్ విగ్రహం వద్దకు పరేడ్ చేస్తూ బారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. కళాభవన్లో నిర్వహించిన కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వర్మ రాజు, ముఖ్య అతిథులు, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొని ప్రసంగించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను విద్యార్ధులకు తెలియజేశారు. రాహుల్ విద్యాలయం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలో ఉత్సాహం గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను,ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి. ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ, పాఠశాల ఈడి టి.వి.పి.సి శాస్త్రి లుఅభినందించారు.ఈ కార్యక్రమం లో రాహుల్ విద్యాలయం డైరక్టర్ కొసరాజు హరి చరణ్, ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహ రావు, గురజాల రామారావు,బోసు బాబు, క్రాంతి కుమార్, ఉస్మాన్, సునీత, రమ, ఆనంద్, శ్రీధర్ బాబు,పుర ప్రముఖులు మాతా రమణయ్య, తాతారావు, వేణుగోపాల రావు, వెంకన్న, మాధవరావు , ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి స్కూల్లో ఘనంగా జెండా పండుగ



**గుండాల ప్రజా జ్యోతి జనవరి 26.** మండల కేంద్రంలోని ప్రగతి స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక పాఠశాల ఆవరణలో జెండాను గుండాల సర్పంచ్ కొమరం సీతారాము లు జెండా ఎగరవేయగా విద్యార్థులతో వివిధ రూపాలతో విన్యాసాలు నిర్వహించారు మూడు రోజుల పాటు నిర్వహించిన ఆటలు పాటలు తదితర క్రీడలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ రథసారధి తాటిపల్లి సత్యం తోపాటు బోధన సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండా ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి ప్రజా జ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణలో భాగంగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు డిసిసి దేవి ప్రసన్న గారు, నాగ సీతారాములు గారు, MA రజాక్ గారు, చీకటి కార్తీక్, తూమ్ చౌదరి, కోటేశ్వరరావు (కాంట్రాక్టర్), వలస కుమారు, దేవన్న , MA సవేర్ బాబా వివిధ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చమన్ బస్తి బర్మా క్యాంపు యూత్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కొత్త బోర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట, జనవరి 26, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం, నాచారం గ్రామం, జగదాంబ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కార దిశగా మరో ముందడుగు పడింది. నాచారం గ్రామానికి చెందిన జగదాంబ కాలనీ వాసులు తమకు బోర్ అవసరం ఉందని స్థానిక బీఆర్ఎస్ నాయకులు చీకటి రామారావును కోరగా, కాలనీ వాసుల అభ్యర్థన మేరకు బోర్ ఏర్పాటు చేశారు. ఈ కొత్త బోర్‌ను సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యను పరిష్కరించినందుకు చీకటి రామారావు, మెచ్చా నాగేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇటీవల స్వర్గస్థులైన బెతిని శ్రీనివాస్ రావు మాతృమూర్తి చిత్రపటానికి మెచ్చా నాగేశ్వరరావు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామిని, పాకనాటి శ్రీను, సుదర్శన్ రావు, ముత్యం, బెతిని నాగేశ్వరరావు, కృష్ణమాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మండల వ్యాప్తంగా ఘనంగా జాతీయ పతాకావిష్కరణ
- ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ; జాతీయగీతంతో దేశభక్తి వెలుగు





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 26, ప్రజాజ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నాయి. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తయ్యిన సందర్భంగా, అలాగే వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తి అయ్యిన సందర్భాన్ని గుర్తుచేసుకుని, ఈ వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో దేశభక్తితో నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రతాప్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ ప్రసాద్, మండల పరిషత్‌లో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈవో ఉండేటి ఆనంద్, ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారి ప్రియాంక ముప్పన్నెల జెండాను ఎగరేశారు. పాఠశాలల్లో కూడా ఘనంగా కార్యక్రమాలు జరిగాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఏ. వెంకటేశ్వర్లు, టీజీ టీ డబ్ల్యూ యు ఆర్ జె సి గర్ల్స్ కళాశాలలో చైతన్య ప్రిన్సిపాల్, కేజి బివి పాఠశాల యస్ ఓ శారదా, టీ ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి బాయ్స్ ప్రిన్సిపాల్ బాలరాజు, మహాత్మా జ్యోతి బాపూలే డిగ్రీ బాయ్స్ కళాశాలలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే. బురాన్ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు మరియు మిఠాయిలు అందజేశారు. అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్‌లో సర్పంచ్ లాకావత్ లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోకు, వార్డ్ నంబర్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదే సమయంలో, న్యూ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో మేనేజ్మెంట్ కళావతి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ప్రిన్సిపాల్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, స్వీట్లు పంచి, ఆటపాటల ద్వారా దేశభక్తి భావనను అభివృద్ధి చేశారు. తదుపరి, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ఆఫీసుల్లో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించబడింది.

## మట్టి రోడ్డును నిలిపివేయాలి

- పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేత



**చర్ల, జనవరి 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం ఇసుక వ్యాపారులు తేగడ సమీపంలో తాలిపేరు కాలువను ఆనుకుని సీతమ్మ సాగర్ భూముల్లో నిర్మించిన మట్టి రోడ్డు తక్షణమే నిలిపివేయాలని తేగడ గ్రామ పంచాయతీ ప్రజలు డిమాండ్ చేశారు.సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సేకరించిన భూములను ఇసుక వ్యాపారులకు కట్టబెట్టడం ఏంటని మండిపడ్డారు.కరకట్ట భూమిలో నిర్మించిన మట్టి రోడ్డును తక్షణమే నిలిపివేయాలని పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు.మట్టి రోడ్డును తక్షణమే నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఇరిగేషన్ అధికారులతో పాటు స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసులకు పిర్యాదు చెయ్యనున్నట్లు తెలిపారు.

## శ్రీవాణి స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

- చిన్నారులు రుద్రమదేవి, పోలీస్, ఆర్మీ, అల్లూరి సీతారామరాజు వేసాధారణ







**సుజాత నగర్ ప్రజాజ్యోతి జనవరి 26 :** మండలం లో శ్రీవాణి స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపున్నారు. ఈ గణతంత్ర దినోత్సవముందు రెండు రోజులు క్రీడలు ఆడించి గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవ రోజున బహుమతులు అందజేశారు. చిన్నారులు రుద్రమదేవి, పోలీస్, ఆర్మీ, అల్లూరి సీతారామరాజు వేసాధారణలో అక్కడ వున్న ప్రతి ఒక్క రిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.అలాగే ప్రతి సంవత్సరం జనవరి 26న భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు.1950 జనవరి 26న భారతదేశానికి స్వంత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత దేశం ఒక గణతంత్ర దేశంగా మారింది.గణతంత్ర దినోత్సవం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను గుర్తు చేస్తుంది.ఈ రోజు దేశ రాజధాని న్యూఢిల్లీలో భారీగా పరేడ్ నిర్వహిస్తారు. ఇందులో భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం తమ శక్తిని ప్రదర్శిస్తాయి. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక శకటాలు కూడా ఆకర్షణీయంగా ఉంటాయి.పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మన దేశానికి సేవ చేసిన వారికి ఈ రోజున పద్మశ్రీ అవార్డులు వంటి గౌరవాలు అందజేస్తారు.

## ఎగిరిన జెండా. ఘనంగా గణతంత్ర దినోత్సవం.



**గుండాల ప్రజా జ్యోతి జనవరి 26.** గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా కార్యాలయ ప్రధాన అధికారి జెండాను ఆవిష్కరించగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే సందడి నిర్వహించారు ప్రధానంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఖాసీం జెండాను ఎగరవేయగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి పార్వతమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై సైదా రహూఫ్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ నాగేశ్వరరావు జెండాలను ఎగరవేశారు ప్రభుత్వ దవాఖానాలో డాక్టర్ పి ఎస్ ఎస్ కార్యాలయంలో సీఈవో ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు స్థానిక గురుకులంలో ప్రిన్సిపల్ తదితరులు జండాలను ఎగరవేశారు

## దమ్మపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**దమ్మపేట, జనవరి. 26, (ప్రజా జ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మపేట మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్ నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించి దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, ఐక్యత, సామాజిక సామరస్యత కాపాడినప్పుడే దేశం మరింత ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని, అందులో పేర్కొన్న హక్కులు, బాధ్యతలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ దేశ సేవకు అంకితమవ్వాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఇదే సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహిచారు.